నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 22, డిసెంబర్ 2023 పేజీలు: 04

## కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యునిగా
# నల్లమల్ల గిరిజన బిడ్డ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 21**

**నల్లమల్ల ప్రాంతం** నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం మండలం దేవదారి కుంట గ్రామ వాసి అయిన నల్లమల్ల వాసిన విద్యార్థి దశ మిగతా 2లో..





## వికసిత భారత్ యాత్ర జయప్రదం చేయండి


➤ వివరాలు 02లో..

## విద్యుత్ శాఖను అప్పుల ఊబిలో
# నెట్టిన ఘనత బీఆర్ఎస్దే..

- శ్రీశైలం పవర్ హౌస్‌లో 9 మందిని బలిగొన్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీపై గళం ఎత్తిన నల్లమల్ల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 21:**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలన అస్తవ్యస్తం కావడంతోపాటు విద్యుత్ శాఖను అప్పుల ఊబిలోకి తీసుకువెల్లిన ఘనత వారికి దక్కిందన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమల్ల ముద్దుబిడ్డ అసెంబ్లీ సమావేశాల్లో టిఆర్ఎస్ పార్టీపై గళమెత్తి మాట్లాడారు. గత పదివేల పరిపాలనలో టిఆర్ఎస్ పార్టీ 24 గంటల్లో విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పిన నేతలు విద్యుత్ శాఖను వేల కోట్ల అప్పుల ఊబీలో నెట్టిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా శ్రీశైలం పవర్ హౌస్ లో గత నాలుగు సంవత్సరాల క్రితం స్వరంగంలో తొమ్మిది మంది గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే అక్కడికక్కడే సజీవ దహనమైంది నిజం కాదా అన్నారు. అదేవిధంగా ఒకటో పల్లి గ్రామం నికి గతంలో విద్యుత్ కేబుల్ ను లాగడం జరిగిందని గత రెండు సంవత్సరాల నుండి విద్యుత్ అంతరాయం తీవ్రస్థాయిలో ఆ గ్రామానికి ప్రత్యేకంగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని సభ ముఖం నియోజకవర్గ ప్రజల సమస్యలపై చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే వంశీకృష్ణ అసెంబ్లీలో మాట్లాడుతున్న విషయాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సమాధానం లేక అసెంబ్లీ నుండి వెనుదిరిగి వెళ్లిపోయారు విమర్శించారు. మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ముందుకు వెళ్తాదన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రసంగానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల దగ్గర సమాధానం లేక మౌనంగా అసెంబ్లీ ప్రాంగణానికి బయటకు వెళ్లిపోయారు.



## అసెంబ్లీలో గళం వినిపించిన
# ఎమ్మెల్యే వంశీకృష్ణ

- జన్కో గత సీఎండీ ప్రభాకర్ రావుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 21**

తనకి కేటాయించిన 20 నిమిషాలలోనే వివిధ సమస్యల ప్రస్తావన చేసిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విద్యుత్ రంగం పై దృష్టి సారించి సభలో ప్రస్తావించినరు సబ్ స్టేషన్ లలో సిబ్బంది సంఖ్యను పెంచి నూతన ఉద్యోగాల కల్పన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినరు తెలంగాణ కొరకు పోరాటం చేసి డిమోషన్ కు గురైన విద్యుత్ ఉద్యోగులకు కచ్చితంగా ప్రమోషన్ కల్పించాలని అసెంబ్లీ లో ప్రస్తావించినరు.

మిగతా 2లో..



## బాల వికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

➤ వివరాలు 02లో..



## అసెంబ్లీలో గళం వినిపించిన

# ఎమ్మెల్యే వంశీకృష్ణ

(మొదటిపేజీ తరువాయి..)

చెంచు (%గా+%) ప్రజలకు వ్యవసాయం చేసుకోవడానికి నిరంతరం విద్యుత్ పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తనకి కేటాయించిన 20 నిమిషాలలో వట్వర్లపల్లి గ్రామానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినరు తనకి కేటాయించిన 20 నిమిషాలలోనే శ్రీశైలం ఎడమ భూగర్భ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లో గత 2020 ఆగస్టు లో జరిగిన ప్రమాదంపై విచారణ చేపట్టి, దానికి కారణం అయిన జెన్కో గత %జవీణ% ప్రభాకర్ రావు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినరు 2023 ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గారంటీలలో ఒకటి అయిన గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందచేయాలనికోరడమైనది.

## కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యునిగా

# నల్లమల్ల గిరిజన బిడ్డ

(మొదటిపేజీ తరువాయి..)

నుంచి వారు నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాటాలు చేసిన ఇస్లావత్ శ్రీను నాయక్ ను కేంద్ర నాయకత్వం గుర్తించి కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యునిగా నియమించింది. కావున కేంద్ర నాయకత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## ఈ నెల 24న మాస్టర్ అథ్లెటిక్స్

# జిల్లా జట్టుకు ఎంపికలు

### అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్మ శ్రీనివాస్ యాదవ్



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 21:

ఈ నెల 30, 31వ. తేదీలలో హైదరాబాద్ జిల్లా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించబోయే

తెలంగాణ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే నాగర్ కర్నూల్ జిల్లా జట్టుకు ఈనెల 24వ. తేదిన అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో 35 సంవత్సరాలపై బడిన క్రీడాకారుల నుండి 90 సంవత్సరాల వయస్సు కలిగిన వెటరన్ క్రీడాకారులు పాల్గొనుటకు అర్హులని ఆయన తెలిపారు.స్త్రీ,పురుషుల విభాగాలలో ఎంపికలుంటాయనీ, పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రాలతో ఉదయం 9గంటలకు హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

**ఈవెంట్ల వివరాలు..**

**స్త్రీలు, పురుషులు..:** 100మీ, 200మీ, 400మీ, 800మీ,1500మీ, 5000మీ, 10,000మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, హ్యామర్ త్రో, వాకింగ్ అంశాలలో ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇతర వివరాలకు లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు 9912007708, 9182476069 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# అన్ని భయాలను దూరం చేస్తా..

### - గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

### - మీ సమస్యలు ధైర్యంగా చెప్పుకోండి..

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భారత్ డిసెంబర్ 21

గడిచిన 10 ఏళ్ళలో %మీగా% ను కలవాలంటే భయం.మాట్లాడాలంటే భయం.సమస్య చెప్పుకోవాలంటే భయం.కనీసం ఫోన్ తీసుకొని క్యాంప్ ఆఫీస్ లో అడుగు పెట్టాలంటే భయం. అన్ని భయాలను దూరం చేయనున్న గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చిక్కుడు వంశీకృష్ణ.. డిసెంబర్ 23 నాడు అచ్చంపేట ప్రజాభవన్ లో ప్రజా దర్బార్ ఏర్పాట నూతనంగా ఎన్నికైన అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట ప్రజల సమస్యల పరిష్కారం దిశగా మొదటి అడుగు వేయనున్నారు.

ఎమ్మెల్యే అంటే శాసించే వాళ్ళం కాదు, సేవ చేసే వాళ్ళం అని నిరూపించే దిశగా తనదైన శైలిలో సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటానన్నారు. ఉమామహేశ్వరుడి సాక్షిగా బాండ్ పేపర్ రాసి ఇచ్చిన చిక్కుడు వంశీకృష్ణ నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి అందరికీ అందుబాటులో ఎమ్మెల్యే అనే పాలసీ తో నేడు అచ్చంపేట ప్రజలకి అందుబాటులో ఉండటానికి సిద్ధపడిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ. అచ్చంపేట ప్రజలారా స్వచ్ఛందంగా తరలిరండి. సమస్యలు చెప్పుకోండి. అచ్చంపేట అభివృద్ధిలో భాగం ఖండి.



## వికసిత భారత్ యాత్ర

# జయప్రదం చేయండి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 21:

ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, అర్హులైన వారిని సంక్షేమ పథకాలలో చేర్పించే విధంగా వికసిత భారత్ యాత్ర ప్రారంభం కానుంది అని, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి విజయం సాధించడం ఖాయమని తెలిపారు.నరేంద్ర మోడీ గారు మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చోవడం ఖాయమని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు అహర్నిశలు దేశం కోసం కృషి చేస్తున్నారు అని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం తెస్తానని చెబుతున్న రేవంత్ రెడ్డి, నియంతృత్వ పాలన, ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేసిన నిరంకుశ పాలన ను ధేశ ప్రజలు మరిచిపోలేదని, అట్లాంటి నిరంకుశ పాలన ను తెస్తాం అంటే ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తారని, కేసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది అని, తెలంగాణ లో ప్రజా పాలన ను కోరుకుంటున్నారు అని,ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పాలన కొనసాగితే పోరుబాట తప్పదు అని హెచ్చరించారు.పాలకుర్తి ఎమ్మెల్యే యసశ్విని రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అస్తవ్యస్తంగా ఉన్న పాలన ను గాడిలో పెట్టాలని సూచించారు.ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని ప్రజల పక్షాన నిలబడి భాద్యత కలిగిన ప్రతిపక్షం గా బీజేపీ పోరాటం చేస్తుందని, ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన పథకం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా అధికార ప్రతినిధి,15 వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్,జిల్లా,మండల నాయకులు పైండ్ల రాజేష్, శేఖర్, నడిగడ్డ ఉపేంధర్ కొండా యాకన్న,విజయ్ కుమార్,వినయ్ శర్మ, కాగు నవీన్,సంతోష్,ఛలపతి రాజ్, సందీప్,నూకల నవీన్, జగదీష్, శివ,భషీర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ విద్యుత్ ఉద్యోగుల
# డివిజన్ కమిటీ ఎన్నిక





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 21:**

బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నూతన కమిటీని ప్రకటించారు. సంఘ డివిజన్ అధ్యక్షునిగా సలుగు నరసయ్య, కార్యనిర్వాహక అధ్యక్షునిగా పి. వంశీ, ఉపాధ్యక్షుడు మచ్చ సునీల్,కార్యదర్శిగా బి. మేత్రాం,ఆర్థిక కార్యదర్శిగా తేలిక యాకన్న, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. అశోక్, మహిళా ప్రతినిధిగా ఈ ఉమారాణి , డివిజన్ సలహాదారుగా కోటి లింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి నీలారపు రాజేందర్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు సత్యనారాయణల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో బీసీలకు బదిలీలు పదోన్నతులలో జరుగుతున్న అన్యాయాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అందరూ ఏకం కావాలన్నారు. నూతన కమిటీ ప్రతినిధులు బీసీల సమస్యలపై నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె. బోజాలు, ఏఓ సంతోష్ కుమార్ ,మచ్చ ఐలయ్య, ఎం. రమేష్, ఆర్ సత్యనారాయణ, ఎన్. ప్రసాద్,శామకూరి శ్రీనివాస్, దామోదర్, పాల్గొన్నారు.

# బాల వికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో
# అనాధ వృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 21:**

అనాధ వృద్ధులను చేరదీసి సొంత కొడుకుల కంటే ఎక్కువగా ఆదరించి వారికి సేవలు చేస్తున్న సంస్థ బాలవికాస సంస్థ అని వారి సేవలు మరువలేని మున్సిపాలిటీ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు..గురువారం స్థానిక లైన్స్ క్లబ్ లో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు నిత్యవసర వస్తువులైన బట్టలు బియ్యం పంపిణీని, వృద్ధులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన దుస్తువులను వారు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో 50 మంది వృద్ధులు పాల్గొనగా వారికి సరుకులతో పాటు పెట్టెలు ఇచ్చి భోజనాలు పెట్టి 1,50,000 ఖర్చు పెట్టడం జరిగిందని ,మరో వంద మందికి ఎండి అస్మాది బేగం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ స్వామి,దాతలు శ్రీ మాత,ధనలక్ష్మి శ్రీధర్,దేవేందర్, బాలవికాస సెంటర్ నెల్లూరు రామ, ఎంసీ మద్దెల రమ, శైలజ,ఎం.శోభా రమేష్, కమిటీ లీడర్లు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 21:**

మండలంలోని వెలికెట్ట గ్రామానికి చెందిన కొమ్ము సత్యనారాయణ హైదరాబాద్ లో బతుకుదేరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రమాదనికి గుర్రై హైదరాబాద్ లో కామినేని హాస్పిటల్ లో మృతి చెందారు. దీంతో గ్రామానికి చెందిన పలువురు గురువారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం వైద్యులు తన శరిరాభాగంలో కొన్ని అవయవాలు పనిచేస్తాయని చెప్పడంతో కుటుంబ సభ్యులు అవయవాలు ధానం చేశారు.తాను చనిపోతు కూడ నలుగురికి ప్రాణ దానం చేసిన వారి కుటుంబాన్ని గ్రామానికి చెందిన కొంతమంది తొచినంత ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం సహయం అందించాన వారిలో గ్రామ పార్టీ ఇంచార్జ మాలోత్ సునీత రాజేందర్, గ్రామ ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, వడ్లకొండ వెంకట సాయిలు, అన్నపూరం వెంకన్న గౌడ్, బందు వెంకన్న, భోగ కమలాకర్, కనుకుంట్ల కుమారస్వామి,కొమ్ము యాకన్న, కొమ్ము శీను, దీకొండ సుధాకర్, దీకొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) -చారగొండ వెంకటేష్ డిసెంబర్ 21:**

సీనియర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గురువారం రాత్రి మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మొలకమామిడి గ్రామానికి చెందిన సంపత్ 36 అనే యువకుడు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషించిన యువ నాయకుడు సంపత్ మరణ వార్త విని కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్భంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధికంగా వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీలో అనేక కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న యువ నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరంలోని పలువురు కాంగ్రెస్ నేతలు వాపోయారు.

# నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి శుభాకాంక్షలు

- **వైయస్సార్ తెలంగాణ పార్టీ బోనకల్లు మండల అధ్యక్షులు ఇరుగు జానేష్**

**బోనకల్లు (మాగి ముఖేష్))-(నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 21:**

బోనకల్ మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు హర్షినియం,ముందుగా నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు,ఉపాధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్, సహాయ కార్యదర్శులు,కమిటీ సభ్యుల కి నా తరఫున ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ ఆదర్శవంతంగా ఉండాలని కోరుకుంటూ జర్నలిస్టుల గురించి ఒక నాలుగు మాటల్లో వివరించదలచుకున్నాను జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు, జర్నలిస్ట్ అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని, అవినీతి లొసుగులను బయటకులాగే వేటగాడు.. పొలంలో విత్తుని మొలకెత్తించడా నికి రైతు తన శ్రమను ఎలా ధారపోస్తాడో,ఒక వార్తను సేకరించడానికి,విలేఖరి తన సర్వశక్తులూ ఉపయోగిస్తాడు.. అతనిది బ్రతుకు పోరాటం.. ఇతనిది మంచిని బ్రతికించాలనే ఆరాటం జర్నలిజం బ్రతుకు అక్షరాల వెంట పరిగెడుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో, తన చుట్టూ ఎన్ని సమస్యలు చుట్టిముట్టినా తట్టుకుని సమాజంలో ఉన్న సమస్యలకి పరిష్కారం చూపించాలనే తపనతో, కనిపించిన ప్రతి దాంట్లో జర్నో కోణాన్ని వెతుక్కుంటాడు.. అలా రోజూ కామన్ మ్యాన్‌లా ఆలోచించి జర్నీ మొదలు పెడతాడు జర్నలిస్టు మీ ప్రెస్ క్లబ్ కమిటీ కూడ ప్రజలకూ, ప్రభుత్వాలకు వారధిగా పని చేయాలని ఆశిస్తున్నాను.

